www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 27 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

'ఉపాధికి' నీడ కరువు

రాయచోటిలో ఎండలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

- మండుటెండలో పనులు
- పుట్టలు, చెట్లే టెంట్లుగా..
- 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- విలవిల్లాడుతున్న కూలీలు
- వేసవి అలవెన్స్‌ల్లేక తప్పని తిప్పలు

ప్రజాశక్తి-రాయచోటి/చాపాడు/పోరుమామిళ్ల

ఉపాధి కూలీలకు అధిక ఎండలకు తిప్పలు తప్పడం లేదు. అందుకు అనుగుణంగా అలవెన్సులు, సేద తీరేందుకు వసతి కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాల్ని చాపకింద నీరులా సాగిస్తూనే ఉంది. ఉపాధి హామీ కూలీలకు వసతుల కల్పన కింద ఇవ్వాల్సిన నగదు చెల్లింపులకు ఎగనామం పెట్టింది. టెంట్లు, తాగునీరు, మజ్జిగ, గడ్డపారలు, తట్టా బుట్ట, వేసవి అలవెన్స్, మేట్ల తొలగింపు తదితర సదుపాయాలకు ఇవ్వాల్సిన సుమారు రూ.60పైగా నిలిపేసింది. ఫలితంగా ఉపాధి కూలీలు ఎండల నుంచి ఉపశమనం లభించకపోవడంతో నిర్దేశిత కొలత పరిమాణంలో పనుల్ని చేయడం లేదనే పేరుతో సగానికిపైగా కూలిలో కోత విధిస్తుండటంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. చెరువుల్లో, వంకలలో, పంట కాలువలలో ఉపాధి కూలీలకు వసతుల కల్పనలో ఉపాధి యంత్రాంగం విఫలమైంది.

పని దినాల్లో కూడా కోత...

కేంద్రంలోని బిజెపి సర్కారు ఉపాధి పనుల్లో పారదర్శకత పేరుతో తెచ్చిన టిసిఎస్ నుంచి ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ కింద డిమాండ్ పొందిన ఉపాధి కూలీలు వారంలో నాలుగు రోజులు పనులకు హాజరై మిగిలిన రెండు రోజులు వెళ్లకపోతే వారం రోజులపాటు ఉపాధి కల్పించినట్లు జమ చేసుకుంటోంది. ఫలితంగా డిమాండ్ పొందిన కూలీలు రెండు రోజుల ఉపాధిని వదులుకోవాల్సిన దుస్థితి దాపురించింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం వేసవి అలవెన్సులు, పనికి వెల్లిన రోజులు మాత్రమే నమోదు అయ్యేవి. ఉపాధి కూలి సగానికి పరిమితమైంది. ఉపాధి ప్రదేశాల్లో కూలీల సంరక్షణకు ఉద్దేశించిన సదుపాయాల కల్పనను తుంగలో తొక్కింది. ఫలితంగా కూలి రూ.300 మించి పడడం లేదు. ఉపాధి కూలీల వసతుల కల్పనకు ఇవ్వాల్సిన రూ.87 అలవెన్స్‌ను ఉపసంహరించుకుంది. గతంలో ఉపాధి కూలీలు రూ.30 వేసవి అలవెన్స్, మేట్ అలవెన్స్ రూ.27, తాగునీటికి రూ.ఐదు, గడ్డపారకు రూ.15, తట్టా బుట్టకు రూ.ఐదు, మజ్జిగకు రూ.ఐదు చొప్పున చెల్లించడం తెలిసిందే. టిసిఎస్ సాఫ్ట్‌వేర్ నుంచి కేంద్రం ఎన్ఐసి సాఫ్ట్‌వేర్‌లోకి మార డంతో కత్తిరింపులకు దిగడం ఆందోళన 2లో

చాపాడు మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

పెత్తందారు జగన్‌ను ఓడించండి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.టెక్ రవి

2లో

స్వీయ జాగ్రత్తలతో వడదెబ్బను అధిగమిద్దాం : కలెక్టర్

5లో

కెసి కాలువ దుస్థితి మారేదెన్నడో?

- ఆధునికీకరణ నోచని కాలువ

8లో

నామినేషన్ల పరిశీలన పూర్తి

సిబ్బందితో మాట్లాడుతున్న వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి విజయ్‌రామరాజు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

కడప పార్లమెంట్ ఎన్నికల బరిలో 14 మంది నిలిచారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం 32 దరఖాస్తులను స్క్రూటినీ చేసింది. 18 మంది దరఖాస్తుల్లో లోపాలను గుర్తించి తిరస్కరించింది. కడప పార్లమెంట్ బరిలో ప్రధాన పార్టీల అభ్యర్థులైన వైసిపి తరుపున వైఎస్ అవినాష్‌రెడ్డి, టిడిపి తరుపున చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, కాంగ్రెస్ తరుపున వైఎస్ షర్మిలతోపాటు మరో 11 మంది ఎన్నికల బరిలో నిలిచారు. రాజంపేట పార్లమెంట్‌కు 33 మంది దరఖాస్తులు చేసుకున్నారు. స్క్రూటినీలో 13 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. కడప జిల్లాలోని ఏడు అసెంబ్లీలో జమ్మలమడుగు అసెంబ్లీ స్థానానికి 34 మంది దరఖాస్తు చేసుకున్నారు. స్క్రూటినీలో 10 దరఖాస్తులను తిరస్కరణకు గురయ్యాయి. మైదుకూరు అసెంబ్లీకి 41 మంది దరఖాస్తులు చేసుకున్నారు. స్క్రూటినీలో 28 మంది అభ్య ర్థుల్లో 23 మంది ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపింది. మిగిలిన ఐదు దరఖాస్తులను తిరస్కరించింది. ప్రొద్దుటూరు అసెంబ్లీకి 34 మంది దరఖా స్తులు చేసుకున్నారు. స్క్రూటినీలో 13 తిరస్కరణకు గురయ్యాయి. 21 దరఖాస్తులను ఆమోదించింది. పులివెందుల అసెంబ్లీకి 33 మంది నామినేషన్లు దాఖలు చేశారు. స్క్రూటినీలో మూడు దరఖాస్తులను తిరస్కరించింది. 30 మంది దరఖాస్తులకు ఆమోదం లభించింది. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట 2లో

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట బందోబస్తు

- జిల్లా పోలీస్ పరిశీలకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కడప, కమలాపురంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను పోలీసు అబ్జర్వర్ అర్జిత్ సేన్ ఠాకూర్ శుక్రవారం తనిఖీ చేశారు. తొలుత కమలాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ను నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి ఎన్.సుధాకర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం భద్రత ఏర్పాట్లపై స్థానిక అధికారులతో చర్చించారు. ఆ తర్వాత 2లో

స్ట్రాంగ్ రూములను పరిశీలిస్తున్న జిల్లా పోలీస్ పరిశీలకులు అర్జీత్‌సేన్ ఠాకూర్

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వ్య.కా.స నాయకులు

'ఉపాధి'కి నీడ కరువు ..

(మొదటిపేజీ తరువాయి) కలిగిస్తోంది. వేసవి అల వెన్సను రూ.23 ఇస్తున్నట్లు చెబుతున్నప్పటికీ ఐదు గంటలపాటు పని చేస్తేనే ఇస్తామని మెలిక పెట్టడం విస్మ యాన్ని కలిగిస్తోంది. ఫలితంగా వేసవి అలవెన్స్ పొందే అవకాశం లేకుండా పోయిందనే వాదన వినిపిస్తోంది. తాగునీటికి, మజ్జిగకు, గడ్డపారకు, తట్టా బుట్టకు రూ.5 చొప్పున ఇవ్వాల్సిన అలవెన్స్‌కు తుంగలో తొక్కింది.

పుట్టలు, చెట్లే టెంట్లుగా...

ఉపాధి ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో కూలీ లకు కంపచెట్లు, మట్టి పుట్టలు ఉపశమన కేంద్రాలుగా మారడం ఆందోళన కలిగి స్తోంది. సుమారు 40కిపైగా డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న నేపథ్యంలో ఎండల నుంచి ఉపశమనం పొందడానికి కంపచెట్లు నీడనిస్తుండడం గమనార్హం. మండలంలో కనిష్టంగా రూ.200 నుంచి గరిష్టంగా రూ.300 వరకు పడుతుండడం విస్మ యాన్ని కలిగిస్తోంది. ఏటా 15 శాతం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి కూలి రూ.500కు పెరాల్సి ఉంది. వాస్తవంలో సగటు కూలిని పరిశీలిస్తే రూ.230 మించి పడడం లేదని తెలుస్తోంది. ఉపాధి పనుల కోసం ఇంటి నుంచి సుమారు 2కిమీ నడిచి వెళ్ళాల్సి వస్తున్నది. 5 కిమీ దూరం దాటితేనే రవాణా సౌకర్యం కల్పిస్తున్నారు.

ఉపాధి పనులే ఆధారంగా జీవనం

ఉపాధి కూలీ పనులే ఆధారంగా బతుకుతున్నాం. నిత్యావసరాల ధరల పెరుగుదలకు అనుగుణంగా ఉపాధి కూలీని పెంచాలి. పెరుగుతున్న ధరలతో బతుకడం కష్టంగా మారింది. వేసవి లో వ్యవసాయ పనులు లేకపోవడంతో ఉపాధి హామీ పనులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాము.

- ఓబులమ్మ, ఉపాధి కూలీ, సిద్దారెడ్డిపల్లె, చాపాడు.

ఇంటి నుంచే నీరు తీసుకెళుతున్నాం

ఉపాధి హామీ పనులకు వెళ్ళేటప్పుడు ఇంటి వద్ద నుంచి మంచినీరు తెచ్చుకుంటున్నాం. ఎండలు ఎక్కువగా ఉన్నాయి. పనులు చేసేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నాం.

- ఇ.మహేంద్ర,ఉపాధి కూలీ, దేవపట్ల, సంబేపల్లి.

ఉపాధి హామీని బలోపేతం చేయాలి

ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి ప్రజలు వేసవిలో పూర్తి గా ఉపాధి పథకం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇటువంటి పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయడం ద్వారా కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫలితంగా జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉంది.ఉపాధి పనుల దగ్గర వసతులు కల్పించాలి. దీంతో ఉపాధి కూలిని పెంచుకునే అవకాశం ఉంటుంది.

- శివకుమార్, వ్య.కా.స, జిల్లా అధ్యక్షులు, వైఎస్ఆర్.

దాహం తీర్చలేని ఉపాధి హామీ

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో మెడికల్ కిట్లు, తాగడానికి నీరు, పనిముట్లు, కూలీలకు నీడ సౌకర్యం ఉండటం లేదు. కూలీలకు సరైన సమయంలో బిల్లులు రావడం లేదు. ఉపాధి హామీ పని కావాల్సిన పరికరాలను కూడా ఉచితంగా పంపిణీ చేయాలి. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి ఉపాధి కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి.

- సి.రామచంద్ర, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి, అన్నమయ్య.

పోరుమామిళ్లలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

పెత్తందారు జగన్‌ను ఓడించండి

పులివెందుల టిడిపి అభ్యర్థి బి.టెక్ రవి

మీడియాతో మాట్లాడుతున్న బి.టెక్ రవి

ప్రజాశక్తి - కడప అర్బన్

పేదవాడికి పెత్తందారికి మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో పేదవాడికి ఓటువేయాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెబుతున్నారని, జగన్ వేసిన నామినేషన్ అఫిడవిట్‌లో ఆయన ఆస్తులు రూ.750 కోట్లు చూపించారని, పులివెందుల ప్రజలు ఆలోచించి పేదవాడినైన తనకు ఓట్లు వేసి గెలిపించాలని టిడిపి పులివెందుల ఎంఎల్ఎ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బి.టెక్ రవి) కోరారు. శుక్రవారం ద్వారకా నగర్‌లోని శ్రీనివాసరెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఆస్తులు కేవలం రూ.70 నుంచి రూ.80 లక్షలు మాత్రమేనని పేర్కొన్నారు. పులివెందులకు జగన్ నుదుట ప్లాస్టర్ వేసుకుని వచ్చారని తెలిపారు. అంతకు రెండు రోజుల ముందు ప్లాస్టర్ వేసుకోలేదని చెప్పారు. సానుభూతి కోసం జగన్ ఏమైనా చేస్తారన్నారు. వైఎస్ వివేకానందరెడ్డిని తాను ఎప్పుడూ వ్యక్తిగతంగా విమర్శించలేదని చెప్పారు. పులివెందులలో జగన్ వివేకానందరెడ్డి రెండో పెళ్లి చేసుకున్నారని చెప్పడం అవకాశవాద రాజకీయంగా స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. ఈ విషయం వివేకాకు ఎంఎల్‌సి టికెట్ ఇచ్చినప్పుడు జగన్ తెలిసినప్పటికి బయటకు చెప్పలేదన్నారు. వివేకా హత్యలో ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందని సిబిఐ దర్యాప్తులో ఉందని పేర్కొన్నారు. అవినాష్ తప్పు చేయలేదని చెప్పడం ద్వారా కర్త, కర్మ, క్రియా జగన్ రెడ్డి అని ఆరోపించారు. జగన్ చెల్లెలు షర్మిలా గురించి నీచాతి నీచంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్‌ను విమర్శించిన మీడియాను షర్మిలా వెనకవేసుకువస్తుందని సిఎం మాట్లాడుతున్నారని, మరి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని రిలయన్స్ వారు చంపినట్లు ఆరోపిస్తూ వారి ఆస్తులు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. సిఎం జగన్ అవుతూనే అంబానిని ఇంటికి పిలిపించి ఆయన బంధువుకు రాజ్యసభ సీటు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. వైఎస్ ఆశయం రాహుల్‌ను ప్రధాన మంత్రి చేయడం.ఆ దిశగా షర్మిలా ప్రచారం చేస్తుందని చెప్పారు. వైసిపికి ఓటమి ఖాయమని తెలిపారు. సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, మీడియా కో-ర్డినేటర్ జనార్ధన్ పాల్గొన్నారు.

'పది'లో జిల్లాకు 3వ స్థానం గర్వకారణం

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లా మూడవ స్థానం సాధించడంలో జిల్లా విద్యాశాఖ అధికారిని తీసుకున్న చర్యలు జిల్లా గర్వకారణం అని ఎస్‌టియు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం డిఇఒ అనురాధను సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ఫలితాలు సాధించడంలో ప్రముఖ పాత్ర వహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అభినందనలు తెలియజేస్తుందన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రోపాధ్యాయ సంఘ నేతలు కడప జిల్లా విద్యాశాఖ లోని అసిస్టెంట్ కమిషనర్ (పరీక్షల విభాగం) వెంకటేశ్వర్లు, ఏ.డి మునీర్ ఖాన్, సెక్షన్ సూపరింటెండెంట్ బాదుల్లా, సెక్షన్ క్లర్క్ రమేష్‌ను అభినందించారు. పాఠశాలలు జూన్ 12న పునః ప్రారంభమయ్యే నాటికి హై స్కూల్స్ లో సబ్జెక్టు టీచర్ల కొరత లేకుండా చూడాలని, డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు ద్వారా పదవ తరగతి పిల్లలకు ప్రతి సంవత్సరమూ అందిస్తున్న స్టడీ మెటీరియల్ డిసెంబర్, జనవరిలో కాకుండా జులై, ఆగస్టు లోనే అందితే ఇంకా మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

డిఇఒను సన్మానిస్తున్న ఎస్‌టియు నాయకులు

డిఇవో సానుకూలంగా స్పందిస్తూ హైస్కూలు, హై స్కూల్ ప్లస్ లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తామని, పదవ తరగతి విద్యార్థులకు డీసీఈబీ ద్వారా ఇచ్చే మెటీరియల్ వీలైనంత త్వరగా అందించడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ బాష, సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సురేష్ బాబు, పి.రమణారెడ్డి,కె.బాల గంగిరెడ్డి, రవిశంకర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామ్మోహన్, కడప అర్బన్, రూరల్ రీజియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎవరినీ మోసగించాలన్న ఉద్దేశం షర్మిలకు లేదు

- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ట రామ్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప

తెలంగాణ ప్రజలను, నాయకులను వైఎస్. షర్మిల మోసం చేయలేదని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ట రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కెసిఆర్ నియం తృత్వ, ప్రజా వ్యతిరేక పాలనను అంతమొందించేందుకు 2021 లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని షర్మిల ఏర్పాటు చేశారని పేర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం సోనియా, రాహుల్ గాంధీ లతో సంప్రదించి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఎన్నికల్లో మద్దతు ఇచ్చారని పేర్కొ న్నారు. షర్మిల మద్దతుతో తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలనకు ప్రజలు అంతం పలికి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ వైఎస్. జగన్ నియంత పాలనను అంత మొందించేందుకు కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టాలని రాహుల్ గాంధీ కోరడంతో, అంగీకరించి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. కడప ఎంపీగా షర్మిల పోటీ చేస్తున్నారని, తప్పక విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఏపీలో కూడా అధికారంలోకి తీసుకొస్తారని ధీమా వ్యక్తం చేశారు. దీన్ని చూసి ఓర్వలేక కొందరు నాయకులు తెలంగాణ

మాట్లాడుతున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

నుంచి కొంతమంది నాయకులను కడపకు పిలిపించి షర్మిల బురదజల్లేలా మాట్లాడించడం సరైన పద్ధతి కాదన్నారు. షర్మిల వైఎస్. రాజశేఖర్ రెడ్డి బిడ్డ, నీతి నిజాయితీ, చిత్తశుద్ధితో ఆమె పనిచేస్తున్నారని చెప్పారు. ఎవరినీ మోసగించాలన్న ఉద్దేశం ఆమెకు ఎప్పుడూ లేదన్నారు. తెలంగాణకు చెందిన రాయలసీమ ఓటర్లు ఇక్కడ ఉన్నారని, వారందరూ కూడా మే 13న నిర్వహించే ఎన్నికల్లో కడప ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్. షర్మిలను, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఆదరించి, ఆశీర్వదించి, హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి అఖండ మెజా రిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. పిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్. తులసి రెడ్డి మాట్లాడుతూ ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి రాబో తుందని, ఇందిరమ్మ, రాజన్న రాజ్యం మళ్లీ ప్రజలు చూడబో తున్నారని తెలిపారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి పూర్తిగా వైఫల్యం చెందాయి అన్నారు. టిడిపి, జనసేన, వైసీపీ పార్టీలు బిజెపి చేతుల్లో కీలుబొమ్మలుగా మారాయి అన్నారు.

స్ట్రాంగ్ రూముల వద్ద ..

(మొదటిపేజీ తరువాయి) సి.కె దిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్‌టిపిసి చెక్ పోస్ట్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. స్ట్రాంగ్ రూములకు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్ల గురించి ఆరా తీశారు. ఎలక్షన్ సెల్ ఇన్‌ఛార్జి, 'దిశ' ఇన్‌స్పెక్టర్ వెంకటకుమార్, కమలాపురం సి.ఐ రామకృష్ణారెడ్డి, సి.కె దిన్నె సి.ఐ శంకర్ నాయక్, ఎస్.ఐ హర్షికేశవ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ పరిశీలించారు. ఇవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. స్ట్రాంగ్ రూములకు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్ల గురించి ఆరా తీశారు. కడప వన్ టౌన్ సి.ఐ భాస్కర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ వెంకట కుమార్ పాల్గొన్నారు.

నామినేషన్ల పరిశీలన..

(మొదటిపేజీ తరువాయి) అసెంబ్లీకి 25 దరఖాస్తులు చేసుకున్నారు. జిల్లా ఎన్నికల పరిశీలన యంత్రాంగం స్క్రూటినీ అనంతరం 11 దరఖాస్తులను తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 14 దర ఖాస్తులకు ఆమోదం లభించింది. రాయచోటి అసెంబ్లీకి 24 మంది దరఖాస్తులు చేసుకున్నారు. స్క్రూటినీ అనంతరం ఆరు దరఖాస్తులను తిర స్కరించింది. మిగిలిన 18 దరఖాస్తులను ఆమోదించింది. తంబళ్లపల్లె అసెంబ్లీకి 34 మంది దరఖాస్తులు చేసుకున్నారు. స్క్రూటినీ దశలో 32 దరఖాస్తులను తిరస్కరణకు గురయ్యాయి. దీంతో మిగిలిన 21 దరఖా స్తులను ఆమోదించింది. పీలేరు అసెంబ్లీకి 15 దరఖాస్తులు చేసుకున్నారు. నామినేషన్ల స్క్రూటినీ అనంతరం మూడు దరఖాస్తులు తిరస్క రణకు గురయ్యాయి. మిగిలిన 12 దరఖాస్తులకు ఆమోదం లభి ంచింది. మదనపల్లి అసెంబ్లీకి 19 మంది దరఖాస్తులు చేసుకున్నారు. స్క్రూటినీ అనంతరం నాలుగు దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 15 మంది దరఖాస్తులకు ఆమోదం లభించింది.

ప్రభుత్వ బాలుర వసతి గృహాల సందర్శన

కడప : ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) దృష్టికి తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన కడప నగరంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని, ప్రభుత్వ పరిశీలన గృహాన్ని సందర్శించారు. పిల్లలు ఏయే తరగతులను అభ్యసిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. విద్య చాలా విలువైందని, క్రమశిక్షణతో అభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహము సూపరిం టెండెంట్ డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

29 నుంచి వైవీయూలో చిత్ర శిల్పకళల ప్రదర్శన

కడప అర్బన్ : వైవీయూ విసి చింతా సుధాకర్ శుక్రవారం యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళాశాల విభాగం నాలుగో సంవత్సరం విద్యార్థులు సృష్టించిన చిత్రాలు, శిల్పాల ప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా విసి మాట్లాడుతూ ప్రతిభ కొల మానికంగా నిలిచే ఇలాంటి కళాఖండాలు తోటి విద్యార్థులను ప్రోత్సహిస్తాయన్నారు. ఈనెల 29 నుంచి మే నెల 11 వరకు వైవీ యూ నూతన పరిపాలన భవనం కళ దర్శన్ ఆర్ట్ గ్యాలరీలో చిత్ర, శిల్పాల ప్రదర్శన ఉంటు ందని ఫైనార్ట్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ మృత్యుంజయరావు తెలిపారు.

వయోజన క్షయ టీకా సర్వేలపై నిఘా

ప్రజాశక్తి-కలకడ

వయోజన సర్వేపై నిఘా ఉంచాలని జిల్లా అదనపు జిల్లా వైద్యాధికారి పి.శైలజ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారులు ఎంవి.కిషోర్ కుమార్‌రెడ్డి, పి.జవహర్‌బాబులను అడిగి అటెండెన్స్, ఒపి రిజిస్టర్, సిఎల్ రిజిస్టర్లు, మూమెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆరోగ్య విస్తరణ అధికారి జి.జయరామయ్య టిబి, లెప్రసీ సంబంధించిన రిజిస్టర్‌లను అన్నింటిని తరువగా పరిశీలించారు. కుష్ఠ, క్షయ కేసులు ఎన్ని నమోదు అయ్యాయో తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ షేక్ జమీల్‌అహ్మద్ ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. గ్రామాల వారీగా గళ్ల పరీక్షలు రోజుకి ఎన్ని వస్తా యని తెలుసుకున్నాయని, సచివాలయాల వారీగా సిహెచ్‌ఒలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ల్యాబ్ టెస్ట్‌ల కొరకు గళ్ల నమూనాలు టెస్టుల కొరకు పంపాలని వైద్యాధి కారులను ఆదేశించారు. సచివాలయ జనాభా ప్రకారము టిబి కేసులను నమోదు చేయాలని సూచించారు. అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ సిహెచ్‌ఒలు, ఎఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు ఎక్కువ మందిని ప్రోత్సాహం చేసి బిసిజి టీకాలువేయించాలని వైద్యాధి కారులను ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ శ్రీ నివాసులు, వై.నాగిరెడ్డి, ల్యాబ్ సూపర్వైజర్ డి.భూపతి, హెల్త్ సూపర్వైజర్ వెంక టేశ్వర్‌రావు, స్టాఫ్ నర్స్ జె.భారతమ్మ, గణాంక అధికారి షేక్ ఇస్మాయిల్, ఎఫ్ఎన్ ఒబి అలివేలు, మంగబాయి, అటెండర్ సునీత పాల్గొన్నారు.**కలికిరి :** జిల్లా అదనపు జిల్లా వైద్యాధికారి పి.శైలజ మేడుకుర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధి కారిని అడిగి అటెండెన్స్, ఒపి రిజిస్టర్ సిఎల్ రిజిస్టరు మూమెంట్ రిజిస్టరు పరిశీలించారు. ఆరోగ్య విస్తరణ అధికారి టిబి, ఇసిజి సంబం ధించిన రిజిస్టర్‌లను అన్నింటిని క్రాస్‌చెక్ చేశారు. లెప్రసీ, టిబి కేసులో ఎన్ని ఉన్నది తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ పానీతిరును తెలుసుకున్నారు. ల్యాబ్ రికార్డులన్నీ పరిశీలించారు. గ్రామాల వారీగా స్ఫుటం టెస్టులకు రోజుకి ఎన్ని వస్తాయని తెలుసుకున్నారు. సచివాలయాల వారీగా సిహెచ్‌ఒలు, పిహెచ్‌సి ఆరోగ్యకేంద్రానికి ల్యాబ్ టెస్ట్‌ల కొరకు స్ఫుటం టెస్టుల కొరకు పంపాలని వైద్యాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి చిన్న రెడ్డెప్ప, టిబి సూపర్వైజర్ నాగిరెడ్డి తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ శైలజ

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గాలివీడు

ఈ యేడాది ఎండ తీవ్రత అధికంగా ఉందని, అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నూలివీడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవంతిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, రోగులను అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రాకుండా చూడాలని తెలిపారు. ఎక్కువ ఉష్ణోగ్రత వల్ల శరీరంలోని వేడిని నియంత్రించే విధానం విఫల మవడం కావడం వల్ల, అధిక వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు వడదెబ్బ సంభవిస్తుందని తెలిపారు. వేడికి సంబంధించిన సమస్యల్లో వడదెబ్బ చాలా తీవ్రమైనదని అన్నారు. శరీరంలో వేడిని చల్లబరచడానికి చెమటపట్టే క్రమంలో కొన్నిసార్లు రక్తంలో ద్రవం ఎక్కువగా ఆవిరైపోతుందని, అప్పుడు శరీరంలో ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ కుప్పకూలి, చెమట పట్టడం కూడా ఆగిపోయి, శరీర ఉష్ణోగ్రత బాగా పెరిగిపోతుందన్నారు. చర్మం పొడిబారుతుంది. నీరు, రక్తం పరిమాణం తగ్గడం వల్ల రక్తపోటు కూడా పడిపోతుందని తెలిపారు. వడదెబ్బకు గురైన వారు తీవ్రమైన నీరసం, నిస్సత్తువ, నిస్రాణ ఉంటుందన్నారు. చుట్టుపక్కన వేడిగాలిని, శరీరం తట్టుకోలేకపోతుందని, చల్లబరుచులేకపోతుందనడానికి ఇది ఒక హెచ్చరిక అని అన్నారు. విపరీతంగా చెమట పడుతుంది, శ్వాస ఎక్కువగా తీసుకోవలసి వస్తుందని, ఎక్కువ చెమట పట్టడంవల్ల శరీరంలో లవణాలు కూడా బయటకు వెళ్ళిపోతాయని అన్నారు. నాడి వేగం కూడా తగ్గుతుందని, ఇదే పరిస్థితి ఎక్కువసేపు కొనసాగితే వడదెబ్బకు దారితీస్తుందని తెలిపారు. జీవక్రియలో భాగంగా ఎక్కువ వేడి ఉత్పన్నం కావడం, పరిసరాల్లో వేడి ఎక్కువగా ఉండటం లాంటి కారణాల వల్ల శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ సరిగా పని చేయక శరీర ఉష్ణోగ్రత అమాంతం పెరిగిపోతుందని చెప్పారు. అల్లహేలు, ఉత్తేరకాలు, కొన్ని రకాల ఔషధాలు మొదలైనవి డీహైడ్రేషన్‌కు కలుగ జేస్తాయని తెలిపారు. వడదెబ్బను నివారించడానికి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, అధిక వేడి వాతావరణానికి దూరంగా ఉండాలని సూచించారు. వడదెబ్బకు గురైనపుడు శరీరాన్ని వేగంగా చల్లబరిచే ప్రయత్నం చేయాలని తెలిపారు. చల్లటి నీళ్ల చల్లడం, ఫ్యాను గాలి ధారాళంగా తగలనీయాలి, చల్లటి సెలైన్లు నరాల ద్వారా ఎక్కించడం కూడా చేయవచ్చు తెలిపారు. ఎండలో ఎక్కువగా తిరగరాదని, అవసరమై వెళ్ళవలిస్తే నెత్తికి గొడుగు లేదా టోపీ రక్షణగా వాడాలని, తగినన్ని నీళ్లు తాగాలని సూచించారు. వేసవికాలంలో వదులైన నూలు దుస్తులు ధరించాలని, కారం, మసాలా పదార్థాలు తినడం తగ్గించాలని తెలిపారు. ధ్యానం లేదా యోగాను ప్రాక్టీస్ చేయాలని, తగినంత నిద్ర పోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. వేడెక్కినట్లు లేదా తల తిరుగుతున్నట్లు అనిపిస్తే, మీ శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడటానికి చల్లని స్నానం చేయాలన్నారు. అధిక శరీర ఉష్ణోగ్రత, తలనొప్పి, వికారం, వాంతులు, గందరగోళం వంటి హీట్ స్ట్రోక్ సంకేతాలని, ఇటువంటి లక్షణాల వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళాలని సూచించారు. వడదెబ్బకు గురైన రోగిని నీడపట్టున చేర్చి, దుస్తులను వదులుగా చేసి తడిగుడ్డతో ఒళ్ళంతా తుడవాలని పేర్కొన్నారు. రోగికి తగినంత గాలి ఆడేటట్టు చేయాలని, రోగి చుట్టూ గుమిగూడకూడదని, వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించాలని సూచించారు.ఎండల్లో బయటికి వెళ్లేప్పుడు పొట్టినిండా బిర్యానీలాంటి ఆయిల్ ఫుడ్ తిని వెళ్లకూడదని సూచించారు. తేలికపాటి ఆహారం తిని, మజ్జిగ, పళ్ల రసాలు తాగి వెళ్లడం మంచిదని అన్నారు. శరీరంలో నీటి సమతుల్యత కాపాడు కోవడం చాలా ముఖ్యమని,. ప్రతి అరగంటకు నీళ్లు తాగుతూ ఉండాలన్నారు. రోజుకు ఐదారు లీటర్లు తాగేయాలని. ఒఆర్ఎస్ ద్రావణం, కొబ్బరినీళ్లు, గ్లూకోజ్ కూడా రోజులో రెండు మూడు సార్లు తీసుకుంటే మరీ మంచిదన్నారు.. పిల్లలు, వృద్ధులలో వేడిని తట్టుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. కనుక వేసవిలో వీరికి ప్రత్యేక జాగ్రత్తలు అవసరమని సూచించారు.



వైద్యాధికారి డాక్టర్ ప్రవంతిరెడ్డి

విద్యా కానుక స్టాక్ పాయింట్ పరిశీలన

ప్రజాశక్తి-కలికిరి

విద్యా కానుక ఐదో విడత కు సంబంధించి కలికిరి మండల స్టాక్ పాయింట్‌ను అన్నమయ్య జిల్లా, విద్యా కానుక ఇన్‌ఛార్జి అపర్ణ పరిశీలించారు. వీరి వెంట ఎంఈఒలు కరీముల్లా, నాగార్జున, జిల్లా సిఎంఒ కరుణాకర్ ఆల్టర్‌నేటివ్ స్కూల్స్ కో-ఆర్డినేటర్ చంద్రనాయక్ హజరయ్యారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ విద్యా కానుకకు కేటాయించిన స్టాక్ రూములను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. విద్యా కానుకలో భాగంగా పిల్లలకు సరఫరా చేస్తున్న వస్తువుల వివరాలను క్షుణ్ణంగా సిఆర్‌పిలు తెలుసుకొని ఉండాలని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయడంలో నిర్లక్ష్యం వహించ రాదని, సిఆర్‌పిలకు సూచించారు.

స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న అపర్ణ

నిందితుడి అరెస్టును చూపుతున్న ఎస్ఐ

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కలకడ

మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామ కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని బాల య్యగారిపల్లి పంచాయతీ దేవళంపేటకు చెందిన లేట్ రాజన్న కుమారుడు చలపతి చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారిలో ఉన్న యూనియన్ బ్యాంక్ వద్ద మద్యం బాటిల్లు తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ దాడులలో చలపతి వద్ద ఉన్న 15 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, చలపతిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

-ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాశక్తి -బద్వేలు

మండలంలోని గోపవరం మండలం సూరెపల్లి, అడుసువారిపల్లిలో హరికృష్ణరెడ్డి సిద్ధ వెంకట సుబ్బారెడ్డి ఆధ్వ ర్యంలో ప్రజాదీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్ లోకో కన్వీనర్లు, కార్యకర్తలు సైనికులుగా పనిచే యాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా సంక్షేమానికి కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-బి.కొత్తకోట

యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సెక్రటరీ టి.శ్రీనివాసులు,పవిత్ర కుమార్తె టి.జ్ఞాన్విక పుట్టినరోజు సందర్భంగా బెంగుళూరులోని శబరి ఆశ్రయ దామా ఆశ్రమం నందు వృద్ధులు,చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని వంద మంది వృద్ధులు, పిల్లలకు పండ్లు, స్వీట్లు, సమోసా జ్యూస్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ తన కుమార్తె జన్మదిన వేడుకలను చిన్నారులు, వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సభ్యులు అనిల్, అష్రఫ్, సురేష్, రెడ్డెప్ప పాల్గొన్నారు.

వృద్ధులకు ఫలహారం అందిస్తున్న శ్రీనివాసులు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ భాస్కర్

సాఫ్ట్ స్కిల్స్‌పై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-రామాపురం

మండల పరిధిలోని భాస్కర్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో మొదటి సంవత్సరం విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్ అందించడానికి సెవెన్ సెన్స్ టాలెంట్ సొల్యూషన్ ఒప్పందం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రోగ్రాం వల్ల విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానానికి మించిన నైపుణ్యాన్ని అందించడం కోసం బిట్స్ కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్ అందించడానికి సెవెన్ సెన్స్ టాలెంట్ సొల్యూషన్ సంస్థతో అనుసంధానం కావడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. తమ కాలేజీలో ఇలాంటి ప్రోగ్రాంలో ఏర్పాటు చేయడం వల్ల చాలా సమాచారం కమ్యూనికేషన్ టెక్నిక్, సాఫ్ట్ స్కిల్ మెరుగుపరుచుకోవడానికి చాలా ఉపయోగపడు తుందని జగదీష్ అనే విద్యార్థి తెలిపారు. తమ కళాశాల యజమాన్యం విద్యార్థులలో కమ్యూనికేషన్ నైపుణ్యాలను అందించడం కోసం జాబ్ మార్కెట్ గ్రాజివేషన్ పోటీ తత్వంలో ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు.

ఘనంగా పోలేరమ్మ జాతర

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని కలిచెర్ల పంచాయతీలోని శ్రీ పోలేరమ్మ జాతర ఘనంగా జరిగింది. మండలంలోని మిట్టవాండ్లపల్లి, కలిచెర్ల, తాటిమాకులపల్లి, ఎర్రగుట్టపల్లి నుంచి అమ్మవారికి దీలు, బాణాలు మహిళలు తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతరం అమ్మవారికి మొక్కుబడులు ఉన్నవారు చాందిని బండ్లు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యాలో రంగు రంగుల బాణాసంచా ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో మహాభారతం నాట కాలు ఏర్పాటు చేశారు. తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ చెన్నకేశవ పర్య వేక్షణ నిర్వహించారు. జాతరకు బెంగళూరు, మదనపల్లి, రాయచోటి, కదిరి తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యాలో భక్తులు తరలివచ్చారు.

ఎన్నికల ప్రచారంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల

సంక్షేమమే వైసిపి ఎజెండా : ఎంపీ

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

రాష్ట్ర సంక్షేమమే వైసిపి ఎజెండా అని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పాత బజారులో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోటశివసాయి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మిథున్‌రెడ్డి, గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికలలో వైసిపిని గెలిపించాలని కోరారు. త్వరలో వైసిపి ప్రకటించే నూతన మేనిఫెస్టో మరింత ప్రజా రంజకంగా ఉంటుందని తెలిపారు. సచి వాలయాలు, వాలంటీర్ వ్యవస్థ రూపకల్పన చేసి ప్రజా రంజక పాలనకు నాంది పలికారని తెలిపారు. విద్యావ్య వస్థను పూర్తిస్థాయిలో బలోపేతం చేశారని చెప్పారు. నవరత్నాల పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలు జీవితాల్లో వెలుగు నిండాయని అన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమనవర్మ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి.నాగేంద్రయాదవ్, గుత్తిరెడ్డి హరినాథరెడ్డి, సర్పంచ్‌లు సుబ్రమణ్యంరాజు, రెడ్డి, వినోద్, రామకృష్ణ, శ్రీకారం శివయ్య, సుబ్రమణ్యంసాయి, నాగరాజ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జోరుగా పార్టీల ప్రచారాలు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తల్లెం భరత్

పెద్దిరెడ్డి కుటుంబంపై విమర్శలు తగవు

- తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-పుల్లంపేట

పెద్దిరెడ్డి కుటుంబంపై టిడిపి అధ్యక్షులు చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని, పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత మీకు లేదని గుంతకల్లు రైల్వేబోర్డు మెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తమ పార్టీ కార్యా లయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబం వైఎస్ఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితం ఉంద న్నారు. చిన్న వయసులోనే ఎంపీ మిథున్ రెడ్డి ప్యానెల్ స్పీకర్ గాను, 8 జిల్లాలకు పార్టీ ఇన్‌ఛార్జిగా బాధ్యతలతో చురుగ్గా పాల్గొంటూ ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న నాయకుడిగా ఎదుగుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న మిథున్ రెడ్డి పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని, ధైర్యం ఉంటే రాజకీ యంగా ఎదుర్కొని ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని అన్నారు. చిత్తూరు జిల్లాలో చంద్రబాబు కంటే పెద్దిరెడ్డి కుటుంబమే ఎక్కువ సీట్లను గెలుచుకుంటూ వస్తుందని ఏనాడు కూడా పెద్దిరెడ్డి ఫ్యామిలీ కంటే ఎక్కువ సీట్లు చంద్రబాబు నాయుడు సంపాదించుకున్న దాఖలాలు లేవని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే పై ఎర్రచందనం స్మగ్లర్ అంటూ తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదని దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. 2019 జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బోనాసి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పవన్ కల్యాణ్, చంద్రబాబులు రైల్వే కోడూరు నియోజకవర్గంలో డబ్బే ప్రామా ణికంగా సీట్లు పంపిణీ చేశారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటమి ఖాయమని అన్నారు.

ఎన్నికల ప్రచారంలో ముక్కా కుటుంబ సభ్యులు

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి-పుల్లంపేట

ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని టిడిపి యువనాయకుడు ముక్కా సాయివి కాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వై.కోట పంచా యతీలో శుక్రవారం తన సతీమణి శిరీష ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఎన్‌డిఎ ప్రకటించిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలపై కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట ఎంపీ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రైల్వే కోడూరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే

చాపాడు : మండల పరిధిలోని ద్వారకా నగరం గ్రామంలో సీతాలక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వ హించారు. అనంతరం సీతారామ కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి టి. క్షమయ్య, కాత్యాయని కన్‌స్ట్రక్షన్ ఎండి పి.వి.రమణారెడ్డి, సర్పంచ్ సరోజమ్మ, మాజీ సర్పంచ్ హజరత్ రెడ్డి, రామిరెడ్డి, వీరారెడ్డి, సుధీర్ కుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రచారంలో చిన్నపిల్లలతో ద్వారకనాథ్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమం వైసిపి నినాదం

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం యధావిధిగా కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలి పించుకోవాలని పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బి.కొత్త కోట మండలం గుడిపల్లి, జరపల్లి, మొరవపల్లిలో విస్తృత పర్య టన చేశారు. గడపగడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరిస్తూ మంచి జరిగి ఉంటేనే ఓటు వేయమని ప్రజలను కోరారు. కూటమితో వస్తున్న చంద్ర బాబుకి తగిన గుణపాఠం చెప్పాలని, సూపర్ సిక్స్ కాదు, సూపర్ 100 పెట్టినా కూడా చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. చెప్పిన హామీలు అమలు చేసిన దాఖలాలు లేవనే విషయం ప్రజలకు తెలుసని అన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డిని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను కోరారు. ఎంత మంది ఏకమైనా జగన్మోహన్‌రెడ్డి ప్రభంజనాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, గుడిపల్లి సర్పంచ్ రఘు, వైసిపి మండల కన్వీనర్ ప్రదీప రెడ్డి, వైసిపి టౌన్ కన్వీనర్ సి.ఆర్.చిన్ని కృష్ణ, మండల ప్రత్యేక ఆహ్వానితుడు అరుణ్ కుమార్‌రెడ్డి, కొండ సిద్ధార్థ సచివాలయం కన్వీనర్ కంచి కల్యాణ్ కుమార్ రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ నాసర్, భీమగాని ప్రభాకర్‌రెడ్డి, మదు మూరు సర్పంచ్ నాగరత్న భాస్కర్ నాయుడు, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్‌బాషా, ఎంపిటిసిలు నాగా ర్జునా రెడ్డి, రామసుబ్బారెడ్డి, ఎస్ఎస్ ఫయాజ్, నరసింహ నా యుడు, సద్దాం, అఖిలేష్‌రెడ్డి, ఎంఎల్‌ఒ ఇంతియాజ్, వైసిపి జాఫర్‌బాషా, సాయి,పవన్ పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** నియోజకవర్గ మరింత అభివృద్ధి కోసం వైసిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సతీమణి కవితమ్మ కోరారు. శుక్రవారం ఆమె జుంజర పెంట పంచాయతీలో ముమ్మర ప్రచారం చేశారు. ప్రతి పల్లెల్లోనూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ వైసిపిని గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు

రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపిని ఆదరించండి

నిమ్మనపల్లె : రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపిని ఆదరించాలని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లె నియోజ కవర్గం నిమ్మనపల్లి మండలం మాజీ మండల అధ్య క్షులు రాజన్న ఆధ్వర్యంలో ముష్టూరు పంచాయతీలోని పారేసు వారిపల్లె, తవళం పంచాయతీలోని ఎగువపల్లె, శ్రీరామ పురంలో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల ఎన్నికల ప్రచారాన్ని తెలుగు తమ్ముళ్లు నిర్వహించారు. ఈ ప్రచా రంలో ఆర్‌జె. వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని అన్నారు. ముఖ్యంగా పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం అందించిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి సుమారు 12 వేల కోట్ల రూపాయలను సర్పంచ్‌లకు తెలియకుండా వారి ఖాతాల నుంచి దొంగలించిందని అన్నారు. గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు ప్రజలకు అవసరమైన వీధిలైట్లు ఏర్పాటు చేయడం, తాగునీటి వసతి కల్పిం చడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. రాజంపేట వద్ద అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే దానిని ఇంతవరకు నిర్మించలేదని, కానీ రైతుల పట్ల కపట ప్రేమను ప్రదర్శి స్తున్నాడని తెలిపారు. నేడు గ్రామాలలో తిరుగు తుంటే టిడిపి చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసు కుంటున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో గ్రామాల్లో ఎక్కడ కూడా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించలేదని, సిసి రోడ్లు కానీ, మురుగునీటి కాలువలు కానీ, తాగునీటి సదుపాయాలు వంటివి ఏవి పట్టిం చుకోలేదని వివ రించారు. రాష్ట్ర ప్రజలను చూపించి అప్పులు తెచ్చి పంచి పెట్టారని, నేడు ప్రతి ఒక్కరిపై మోయ లేని అప్పుల భారం ఉందని, రాష్ట్రం అప్పుల్లో కూరుక పోయిందని పేర్కొన్నారు. మహిళలు, యువత మేలు కోవాలని, వారి భవిష్యత్తు కోసం కలలుకనే, కష్టపడే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. మదనపల్లి ఎమ్మెల్యేగా షాజహాన్‌బాషాను గెలిపించుకోవాలని కోరారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడగానే మదనపల్లెను జిల్లాగా చేస్తామని, మదనపల్లె-నిమ్మనపల్లె రోడ్డును డబుల్‌రోడ్డుగా విస్తరి స్తామని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి మాటలను ఒక్కసారి నమ్మి ప్రజలు మోసపోయారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు అంత చంద్రబాబు నాయుడు రాక కోసం ఎదురు చూస్తు

పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న షాజహాన్‌బాషా

న్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు రాజన్న, సర్పంచ్ రెడ్డప్ప, మాజీ సర్పంచులు రమణ, రఫీ, శ్రీరాములు, జగదీష్, సుధాకర, మాజీ ఎంపిటిసి రెడ్డన్న, ఎల్లారెడ్డి, చంద్ర సింగ్, శ్రీపతి, మేష రామకృష్ణ, ఖాసీం ఖాన్, షఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

రామసముద్రం : మండలంలోని మాలేనత్తం గ్రామంలో టిడిపి నేత రూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలోకి భారీగా చేరికలు జరిగాయి. మదనపల్లి అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా వంద మందికి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ అందరూ కష్టపడి తెలుగుదేశం పార్టీ అమలుచేయనున్న పథకాలను ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొనివచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. టిడిపినాయకులకు , కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్, కొండూరు నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటును అభ్యర్థిస్తున్న నిస్సార్ అహ్మద్

చేసిన అభివృద్ధే గెలిపిస్తుంది : నిస్సార్

రామసముద్రం : మండలంలోని నారిగానిపల్లి పంచాయతీలో సర్పంచ్ కవిత ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే మరోసారి వైసిపి ఆదరిం చాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనను గెలిపించి తీరు తాయని అన్నారు. ఎంపీగా మిథున్ రెడ్డిని గెలిపించి తీరు తాయని ధీమా వ్యక్తం చేశారు. పేద, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు వందకి వంద శాతం అమలు చేశారని అన్నారు. మదనపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ వైసిపి సైనికులుగా పనిచేసి మండలంలో అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం నారిగానిపల్లి, పులకుంట్లపల్లి, ఎగువలంభంవారిపల్లి, దిగువలంభంవారి పల్లి, ఆల్వేపల్లి, కోత్తిండ్లు, కమ్మవారిపల్లి పంచాయతి, ఎలకపల్లి పంచా యతీలలో పార్టీ గెలుపు కోసం కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో ఎంపిపి కుసుమ కుమారి, సింగల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి, రాయలసీమ రవీంద్ర, హైదర్ వలి, జి.కె చంద్ర, నారిగానిపల్లి రెడ్డెప్ప, ఎగువోల్ల వెంకటస్వామి, శీన, మోటోళ్ల రెడ్డెప్ప , మల్లి కార్జున, బిఎస్‌ఎన్‌ఎల్ నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి గెలుపే లక్ష్యం

నిమ్మనపల్లి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు కదలాలని మదనపల్లి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా తనయుడు జునయ్యద్ అక్బరీ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తలతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మదనపల్లి నియోజకవర్గంలో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషాను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి బహుమతిగా అందిం చాలన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో తిరిగి టిడిపి జెండాను ఎగం వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయ కులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి టిడిపి ఇప్ప టికే ప్రకటించిన మినీ మేనిఫెస్టోను వివరించాలని తెలి పారు.కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాజన్న, మాజీ ఎంపిపి పారిజాత మల్లికార్జున, హాస్పిటల్ మాజీ చైర్మన్ శ్రీపతి, మాజీ సర్పంచ్ మల్లప్ప, నాయకులు, జగదీష్, సుధాకర, ఖాసీం ఖాన్, ఎల్లారెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

పుల్లంపేట : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శు క్రవారం గద్దలరేవుపల్లి పంచాయతీలోని పాయల వారిపల్లి దళితవాడ, పాయలవారిపల్లి, గద్దలరేవుపల్లి, గద్దలరేవుపల్లి, తదితర గ్రామాలలో వైసిపి మండల కన్వీనర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వ హించారు. వైసిపి అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్ర మంగా అందాలంటే మరల వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ ప్రజలకు జగన్‌పై ఉన్న నమ్మకమే వైసిపిని గెలిపిస్తుందని తెలిపారు. మేనిఫెస్టో అంటే దాని నిర్వచనం పవిత్ర గ్రంథం అని మార్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. త్వరలో వైసిపి ప్రకటించే నూతన మేనిఫెస్టో మరింత ప్రజా రంజకంగా ఉంటుందని తెలిపారు. సచి వాలయాలు వాలంటీర్ వ్యవస్థ రూపకల్పన ప్రజా రంజక పాలనకు నాంది పలికినట్లు తెలిపారు. విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో బలోపేతం చేసినట్లు చెప్పారు. పెట్టు బడిదారుల ఆలోచనలను అనుసరించే మార్గాలను అను సరిస్తూ, పెత్తందారులకి మద్దతుగా చంద్రబాబు పని చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వీర్ల దుర్గా నాగేంద్ర, శంకర్రాజు, కొర్లకుంట ఉపసర్పంచ్ ముక్కా రూపేష్‌రెడ్డి, వైసిపి మండల జనరల్ సెక్రటరీ బైనేని రెడ్డికుమార్, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో సాయికిషోర్‌రెడ్డి

రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న సునీత

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

కడప పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైఎస్. షర్మిల, పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ధ్రువ కుమార్‌రెడ్డి పోటీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని మాజీ మంత్రి వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణంలో నగిరిగుట్ట రాజారెడ్డి కాలనీలలో రోడ్ షోలో మాట్లాడుతూ కీ.శే. రాజశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని, వారి హయాంలోనే పులివెందుల పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో నరెడ్డి శివ ప్రకాష్ రెడ్డి లతోపాటు కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

29న అంతర్జాతీయ నృత్య దినోత్సవం

కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఈనెల 29న, సాయంత్రం 5.30 గంటలకు అంతర్జాతీయ నృత్యదినోత్సవం సందర్భంగా తిరుపతిలోని భారతీయ నృత్యసంస్థాన్‌కు చెందిన 30 మంది ప్రముఖ నర్తకీమణులతో భరతనాట్యం, కూచిపూడి నృత్యప్రదర్శనలను నిర్వహిస్తున్నట్లు వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

మూల ప్రసాద్‌రెడ్డికి డాక్టరేట్ ప్రదానం

కడప అర్బన్ : నగరంలో పర్యావరణ మిత్ర సమూహం సొసైటీ నిర్వహిస్తూ, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, తల్లెంవారి పల్లె, ఓబులవారిపల్లి మండలంలో జీవ శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మూల ప్రసాద్‌రెడ్డికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. 'ఎవాల్యుయేషన్ ఆఫ్ కౌవ వారిన్ ఆస్ ఎ పొటెన్షియల్ యాంటీ కన్వల్సంట్: ఆన్ ఇన్ వైవో అండ్ ఇన్ సిలికో అప్రోచ్ ఆన్ ఏపీలెప్సి' అనే అంశంపై శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ కె.ఎల్లమ్మ పర్యవేక్షణలో పరిశోధనా పత్రం సమర్పించారు. దీంతో యూనివర్శిటీ వారు మూల ప్రసాద్‌రెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఎస్‌వి యూనివర్సిటీ పరీక్షల విభాగం అధిపతి దామ్లానాయక్ ఈ విషయాన్ని ధృవీకరించారు.

బధిర బాలబాలికలకు ఉచిత ప్రవేశాలు

కడప అర్బన్ : హెవిటి-మూగ (బధిర) బాలబాలికలకు 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు హెలన్ కెల్లర్స్ బధిరుల ఉన్నత పాఠశా, జూనియర్ కళాశాల, కడపలో రాయలసీమ ప్రాంతంలోని చెవిటి-మూగ (బధిర) బాలబాలికలకు ప్రవేశాలు కల్పిస్తున్నామని విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ పి.దౌలత్ ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచిత విద్య, హాస్టల్ వసతితో పాటు స్పీచ్ థెరఫీ, ఆడిటరి ట్రైనింగ్, కంప్యూటర్, టైలరింగ్‌లో శిక్షణ ఇస్తామని తెలిపారు. పాఠశాల, కళాశాలలో చేరదలచిన తల్లిదండ్రులు అన్ని సర్టిఫికెట్లు, పాస్‌పోర్టు సైజు ఫొటోలను తీసుకుని విద్యార్థులను పిలుచుకుని రావాలని పేర్కొన్నారు. చిరునామా హెలన్ కెల్లర్స్ బధిరుల ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, రాజీవ్ గృహకల్ప రోడ్డు, సెంట్రల్ జైలు దగ్గర, రామాంజనేయపురం, కడప, సెల్ నంబరు 9849311680, 9966006758 సంప్రదించాలని తెలిపారు.

స్వీయ జాగ్రత్తలతో వడదెబ్బను అధిగమిద్దాం

- జిల్లా వ్యాప్తంగా విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి

- వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప

ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్య సూత్రాలు, స్వీయ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు శుక్రవారం పేర్కొన్నారు. వైఎస్ఆర్ జిల్లాలో కొద్ది రోజులుగా ఎండ తీవ్రత అధికమైందని, వడ గాల్పులకు ప్రజలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదముందని చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో రోజువారీ ఉష్ణోగ్రతలు 40 నుంచి 44 డిగ్రీలగా నమోదు అవుతున్నాయన్నారు. అధిక ఉష్ణోగ్రతలు ఇలా మరికొన్ని రోజులు కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవదాంతో పాటు ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు.

వేసవిలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలుల కారణంగా వచ్చే వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి సమస్యలు వస్తాయన్నారు. సరైన సమయంలో వాటికి చికిత్స తీసుకోకపోతే సమస్య ప్రాణాంతకంగా మారవచ్చన్నారు. విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు వేసవిలో అనవసరంగా బయటకు రాకూడదని అత్యవసర పనులు ఉంటే ఉదయం పూటనే పూర్తి చేసుకోవాలన్నారు.

వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్తగా గొడుగు వాడటం, తెలుపు రంగు, పలుచటి చేనేత వస్త్రాలను ధరించడం, తలకు టోపీ లేదా రుమాలు వాడటం, వేడిగాలులు తగలకుండా చూసుకోవడం వంటి జాగ్రత్తలు తప్పక పాటించాలన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు లేదా అంతకంటే ఎక్కువసార్లు మంచి నీరు తాగడం మంచిదన్నారు. ఎండలో తిరిగే సమయంలో నిమ్మరసం, కొబ్బరి నీరు, చల్లని మంచి నీరు తాగడం వల్ల వడదెబ్బ నుంచి రక్షించుకోగలమన్నారు. అతి శీతల పానీయాలు, మంచు ముక్కలతో కూడిన ద్రావకాల వాడకం తగ్గించాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సూచనలను, జాగ్రత్తలను తప్పక పాయించాలని సూచించారు.

అటవీ పరిసర ప్రాంతాల్లో వన్యప్రాణులు, పశు పక్షాదులకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా.. అక్కడక్కడా నీటి తొట్టెలు ఏర్పాటు చేసి.. నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని ఆటవీశాఖాధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు సూచించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంల వేసవి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల మొదలైన జీవాలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్త చర్యలతో పాటు అన్ని పశు ఆరోగ్య కేంద్రాల వద్ద పశువులకు నీటి తొట్ల ఏర్పాటు చేయాలన్నారు. రైల్వే, ఆర్టీసీ శాఖల అధికారులు బస్టాం డ్, రైల్వే స్టేషన్‌లలో తాగు నీటి వసతితో పాటు ప్రథమ చికిత్సకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టా లన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండలాల్లోని పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకునేలా బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఒఆర్ఎస్ ప్యాకెట్ల సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 104, 108 మొబైల్ మెడికల్ వాహనాల సేవలను . వేసవిలో విస్తృతం చేయాలన్నారు. వడదెబ్బ, అతిసారం.. లాంటి సమస్యలపై వైద్య ఆరోగ్య సిబ్బంది, అధికారులు వెంటనే స్పందిస్తూ తక్షణ సేవాలందించాలన్నారు. వడదెబ్బ కేసుల రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ. వివరాలను. తమకు నివేదించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జనసమూహాలు ఉన్నచోట విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంలో స్వచ్ఛంద సంస్థల (రాజకీయ పార్టీలతో ప్రమేయం లేకుండా) భాగస్వామ్యంతో విరివిగా ఏర్పాటు చేయించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో రద్దీగా ఉండే ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర గ్రీన్ తెరలను ఏర్పాటు చేయించాలన్నారు. డిఆర్‌డిఎ, మెప్మా శాఖల ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యల ద్వారా అవసరం ఉన్న చోట మంచినీటి చలివేంద్రాల నిర్వహణ బాధ్యతను అప్పగించాలన్నారు. ఎండ సమయంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పని చేసేవారు, వేసవి సీజన్‌లో జాగ్రత్తలు తప్పక పాటించాలన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు అత్యంత జాగ్రత్తలు వహించాల్సి ఉంటుందన్నారు.

అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీని బాగుచేస్తాం

- టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి అభ్యర్థి మాధవి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి 50వ డివిజన్ దళిత కొట్టాలులో పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రజలకు టిడిపి పథకాలను వివరించారు. మార్పు కావాలంటే టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సైకిల్ గుర్తుకు ఓటువేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపు నిచ్చారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను సరి చేస్తామని పేర్కొన్నారు. కొత్త కాలువలు నిర్మిస్తామని చెప్పారు. చెత్త, వ్యర్థ పదార్థాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇంటి నుంచి చెత్త సేకరించేలా చర్యలు చేపడతామన్నారు. నగర వ్యాప్తంగా మహిళలకు ప్రత్యేక టాయిలెట్స్ నిర్మిస్తామని పేర్కొన్నారు. పారిశుధ్య వ్యవస్థను పటిష్ట పరిచి ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా స్వచ్ఛ కడప సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యువరాజ్, నవీన్, రాజ, చంద్ర, పవన్, సుబ్బు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో భారీ చేరికలు

నగరంలోని 7వ డివిజన్ శంకరాపురంలో యువత టిడిపిలో భారీగా చేరారు. శుక్రవారం వీరిని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. అహమ్మద్ బాష, వంశీ యాదవ్, వసంత్ యాదవ్, తిరుమల ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో 70 కుటుంబాలు చేరాయి. మహిళలు భారీగా హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు రాజగోపాల్‌రెడ్డి, అశోక్, చిన్నబాబు, శ్రీను, చంద్రవేఖర్, జయంత్, జిలానీబాష, రవిశంకర్, తుంగ రమణ, విజయ్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులు

సర్టిఫికెట్లు జీవనోపాధికి పునాదులు

ప్రజాశక్తి -కడప

సర్టిఫికెట్లు భవిష్యత్‌లో విద్యార్థుల జీవనోపాధికి పునాదులని ప్రభుత్వ పురుషుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఎకనామిక్ జువాలజీలో సర్టిఫికెట్ కోర్స్‌కు సంబంధించిన వాలిడిక్టరీ, సర్టిఫికెట్ ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంపొందింప చేయవచ్చన్నారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవి శేఖర్ మాట్లాడుతూ దాదాపు 25 మంది రిజిస్టర్ చేసుకున్నారని విద్యార్థులందరూ కూడా ఈ సర్టిఫికెట్ ద్వారా పెంపొందించుకున్న విజ్ఞానం ద్వారా భవిష్యత్తులో జీవనోపాధికి అవసరమైనటువంటి కోర్సులను అవలంభించుకోవచ్చని చెప్పారు. కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ వై. సావిత్రి మాట్లాడుతూ పెరుగుతున్న ఆరోగ్య వనరుల దృష్ట్యా, తేనెటీగల పెంపకం పట్టు పరిశ్రమ, చేపల పరిశ్రమలతో పాటు పాడి పరిశ్రమ, వివిధ రకాల కోర్సుల ద్వారా విద్యార్థులు వారి జీవితాలను ఇతరుల మీద ఆధారపడకుండా ఉండేలా మార్పు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇటువంటి అధునాతన కోర్సులు విద్యార్థులకు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మహేష్, బోధనేతర సిబ్బంది, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు

కడప : కడపలోని (ప్రభుత్వ పురుషుల కళాశాల) ఏర్పడి ఇప్పటికి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 28న కడప నగరంలోని చిన్నపరెడ్డి మానస ఇన్ లో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులంతా హాజరై ఉత్సవాల నిర్వహణ, ఆడిటోరియం పునరుద్ధరణలో తమ సూచనలు, సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పూర్తి వివరాలకు పూర్వ విద్యార్థుల సంఘం సెక్రటరీ కె. శివరాం (8639887801)ను సంప్రదించవచ్చునని తెలిపారు.

అభివృద్ధి చేసిన వైసిపిని ఆదరించాలి

- కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి.అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప

రాష్ట్రంలోనూ, కడప అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలోనూ వైసిపి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం, కడప నగర అభివృద్ధికి పాటు పడ్డారని కడప వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్. బి. అంజాద్‌బాషా అన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో కడప వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్. అవినాష్ రెడ్డిని మీ అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి గెలిపించాలని కోరారు. శుక్రవారం ఉదయం కడప నగరం 49వ డివిజన్ ఇన్‌ఛార్జి, కార్పొరేటర్ మధు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ దుర్గ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సాయంత్రం 33 వ డివిజన్ కార్పొరేటర్ చాక్లెట్ గౌస్ బాషా ప్రాంతమైన మట్టి పెద్దపులి వద్ద నుంచి ఆ ప్రాంతం మొత్తం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసిపికి ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వైసిపి కరపత్రాన్ని అందజేస్తున్న అంజాద్‌బాషా

కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మాసీమ బాబు, జిల్లా బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, సిఆర్‌ఐ సునీల్ జయంత్, కళ్యా సుధాకర్, సంగినాదం ఆంజనేయులు, వైసిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, బండి జకరయ్య, షఫీ ఉల్లా, లక్ష్మీనారాయణ, పల్లా రాధాకృష్ణ, మహిళా నాయకులు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, తులసమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

నేత్ర దానం ఇద్దరు అంధులకు వెలుగునిస్తుందని స్నేహిత అమృత హస్త సేవాసమితి అధ్యక్షులు ముమ్మిల రాజు అన్నారు. మండలం లోని ఎర్రిపల్లి గ్రామానికి చెందిన లింగాల వీరారెడ్డి శుక్రవారం మరణించడంతో ఆయన సతీమణి బాల నారాయణమ్మ, కుమారులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్వోత్తంరెడ్డి, రాజగోపాల్ రెడ్డి నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇచ్చారు. ఆయన టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి, వారి స్వగృహంలో లింగాల వీరారెడ్డి పార్థివ దేహం నుంచి కార్నియాలను సేకరించి హైద రాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలు దానం చేస్తే ఆంధత్వంతో ప్రపంచాన్ని చూడలేక పోతున్న అంధులకు చూపు ఇవ్వడతో పాటు మరణించిన తరువాత కూడా మళ్లీ జీవించే

కార్నియాలను అందజేస్తున్న వీరారెడ్డి కుటుంబ సభ్యులు

బృహత్కార్యం గొప్ప వరం అని చెప్పారు. కావున కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరైనా మరణించిన సమయంలో నేత్రదానం పై అవగాహన కలిగి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరించి అంధులకు దానం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యుల కు గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు కృషి చేయాలి

- ఎన్నికల పరిశీలకులు కవిత మన్నికేరి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

నియోజకవర్గంలో మే నెల 13న జరిగే సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల నిర్వహణ అధికారులు సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని ఎన్నికల పరిశీలకులు కవితా మన్ని కేరి తెలిపారు. శుక్రవారం ఆమె తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నిర్వహణపై ఇఆర్ఒ రాజేంద్రతో ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. విఆర్ఒలు మరో మారు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. 49, 50,51 పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. కవిత వెంట మొలకలచెరువు సిఐ మధు, ఎస్ఐ వెంకట్, శివకుమార్, బిసి మౌలాలీలు ఉన్నారు.

పార్టీ కుటుంబం లాంటిది

- జి.వి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

2024 ఎన్నికలలో ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేయాలని పార్టీలో వర్గాలు వర్గ విభేదాలు లేవని, టిడిపి పార్టీ అనేదే ఒక వర్గమని, పార్టీ కుటుంబం లాంటిదని జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రొద్దుటూరు టిడిపి పట్టణ అధ్యక్షులు జబీవుల్లా ఆధ్వర్యంలో మున్సిపల్ 22వ వార్డు హైదర్ ఖాన్‌వీధిలో నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనుభవజ్ఞుడైన బాబు, యువ నాయకుడు లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం పురోగతివైపు అడుగు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేసి టిడిపిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తన వెంట నడిచి ఇబ్బంది పడ్డ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి నాయకులతో చంద్రబాబు చర్చించారని, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం రాగానే ఇక్కడి నేతలకు సముచిత స్థానం గౌరవం కల్పిస్తామని హామీ

టిడిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఇచ్చినట్లు, కావున ఇక్కడి నాయకులు కలిసి పని చేయాలని కోరారు. ఉమ్మడి కడప జిల్లాలో మెజారిటీ స్థానాలు టిడిపి కైవసం చేసుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి టిడిపి నాయకులు నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ జెబీవుల్ల నేడు టిడిపి కార్యాలయం ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు. కార్యక్రమంలో నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, పలువురు టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-రామసముద్రం

రైలు ప్రమాదంలో మృతుల కుటుంబ సభ్యులను శుక్రవారం మదనపల్లి టిడిపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా పరామర్శించారు. గురువారం కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో రైలు ప్రమాదంలో మృతి చెందిన రామసముద్రం మండల పెద్దరాజుపల్లికి చెందిన లోకేష్ భౌతిక ఖాయనికి పూలమాలవేసి నివాళి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. చేతికి అంది వచ్చిన కొడుకులు కళ్లేదుటే మృతి చెందడం భాదకరమని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్, నారాయణ రెడ్డి, ప్రశాంత్ , రమేష్ పాల్గొన్నారు.

ఊపందుకున్న ప్రచారాలు

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

జగన్‌తోనే ప్రజా సంక్షేమం

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అవుతుందని వైసిపి నాయకులు సతీష్ రెడ్డి, వైఎస్ యువరాజ్ రెడ్డి, జడ్‌పిటిసి రవికుమార్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బక్కన్నగారిపల్లెలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని ప్రజలను కోరారు. జగన్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టుతున్నట్లు అన్నారు. సిఎం జగన్, ఎంపీ అవినాష్ రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేద ప్రజల సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి, బక్కన్నగారిపల్లె సర్పంచ్ మల్లయ్య, మాజీ సర్పంచ్ నాగ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ బయన్న, ఎంపిటిసి వరాలు, మాజీ ఎంపిటిసి శ్రీరాములు నాయక్, రామాంజనేయులు, బిసి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్ యాదవ్, సతీష్ రెడ్డి తనయుడు తుషార్ నాగిరెడ్డి, శ్రీరామిరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, రామగంగిరెడ్డి, యూసుఫ్ జమిల్, చాను, ఖదీరుల్లా, పద్మా రాజ్ కుమార్, మహేష్, మునీర్, శ్రీను నాయక్, హేమాద్రీ రెడ్డి, భారతి, మస్తాన్ రెడ్డి, గంగరాజులతో పాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

భావతి తనయుడు సాకేత్ రెడ్డి, అనుచరులు పాల్గొన్నారు.

చేయూతను ఇవ్వండి చేదోడుగా ఉంటాను

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మే 13న నిర్వహించబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా చేయూతనిస్తే గెలిచి ప్రజలకు చేదోడుగా ఉంటానని స్వతంత్ర అభ్యర్థి అల్లె ప్రభావతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీచర్స్ కాలనీ, తాడిపత్రి రోడ్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 24 ఏళ్ల రాజకీయ అనుభవంలో అవినీతిగా సంపాదించిన డబ్బులు తమకు లేవన్నారు. నీతిగా కష్టపడి సంపాదించిన డబ్బులతోనే రాజకీయాల్లో ఉన్నామన్నారు. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి నియోజకవర్గం ప్రజలకు అండగా ఉంటానన్నారు. బాధ్యతతో కూడిన నాయకురాలిగా ఉంటానని చెప్పారు. ఆడబిడ్డగా భావించి పసుపు కుంకుమ అనే పేరుతో ఓటు వేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ప్రభావతి తనయుడు సాకేత్ రెడ్డి, అనుచరులు పాల్గొన్నారు.

నవరత్నాలు కొనసాగాలంటే వైసిపిని గెలిపించాలి

ప్రజాశక్తి - చక్రాయపేట

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు యథావిధిగా కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని మారెళ్ళ మడక, బీసీ కాలనీ, కొండ వాండ్లపల్లి, గండిలో ఇంటింటా ప్రచారం చేశారు. జగనన్న, అవినాష్‌రెడ్డి గెలిస్తే మనమందరమూ బాగుపడుతామన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి శివప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ, సింగల్ విండో అధ్యక్షులు శేషారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లోమడరామాంజుల రెడ్డి, ఎంపిటిసి ఇందుకూరు శ్రీనివాసులు , సర్పంచ్ నరసి ంహులు హర్షద్ బాషా, అంజన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి , చెన్నారెడ్డి, జనార్ధన్ రెడ్డి, గంగిరెడ్డి, సుబ్బిరెడ్డి, మధు, మహేశ్వర్ రెడ్డి, శ్రీరామ్ గురు అంజలి రెడ్డి, చలపతి నాయుడు, చంద్ర, సురేష్ ,ఈశ్వర్ రెడ్డి, ప్రతాప్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి - వేంపల్లె

ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని ప్రజలను టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి కోరారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంపల్లెలోని శ్రీరాంనగర్, రాజారెడ్డి నగర్‌లో మండల కన్వీనర్ రామమునిరెడ్డి తెలుగు యవత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవి తేజా రెడ్డి టిడిపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టిడిపితోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి సైకో పాలనకు ముగింపు పలకాలని కోరారు. ఒక అవకాశం ఎమ్మెల్యేగా బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డికి, ఎంపిగా భూపేష్ రెడ్డిలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, తెలంగాణ వలి, డివి సుబ్బారెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, రెడ్డి కిషోర్, డక్కా రమేష్, వేమా కుమార్, మడక శ్రీనివాసులు, గోగుల మల్లికార్జున, గోగుల మారుతి, బత్తల ఆదినారాయణ, భాస్కర్, వల్లెపు శివ, నరసింహులు, బుజ్జి, యుగంధర్, బాలకృష్ణారెడ్డి, రమణ, ఈశ్వరయ్య, వెంకటయ్య, పూల అల్లాబకష్, జబిబుల్లా, బిజెపి నాయకురాలు సుష్మా, జనసేనతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మరింత సేవ చేసేందుకు అవకాశం ఇవ్వండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మీకు మరింత సేవ చేసేందుకు అవకాశం ఇవ్వండని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మూలే సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మునిసిపల్ పరిధిలోని 13వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమైనారు. ఈ సదర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి జగనన్న అవకాశం కల్పించారని, మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరూ తనకు ఎంపీ అభ్యర్థి అయిన అవినాష్ రెడ్డి అన్నకు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని గెలిపిం చుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



పుట్టా సుధాకర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

టిడిపిలో 40 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి -ఖాజీపేట

మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీ కోటంగురువాయపల్లె గ్రామానికి చెందిన వైసిపినాయకులు కోరా నాగిరెడ్డి కోరా పద్మావతి, ఓబుల్ రెడ్డి, దీపికి, నాగేష్ రెడ్డి, నాగరత్నం, సుబ్బారెడ్డితో పాటు సుమారు 40 కుటుంబాల వారు టిడిపి మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ వారికి పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజోళి ఆనకట్టను పూర్తి చేసి మైదుకూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామాలం చేయడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, టిడిపిమండలం సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి, ఇట్టేం శ్రీరాములు యాదవ్, మాజీ జడ్‌పిటిసి ఇరగం రెడ్డి గోవిందరెడ్డి, మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి మురళీ మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకట రామిరెడ్డి, లక్ష్మీదేవి, కమలాపురం ఫరూఖ్, జండాల బాషా, ఖాదీరుల్లా, అచ్చుకట్ల జిలాన్ బాషా, పిచ్చినాయుడు, హబీబ్, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, తుట్టే రాముయాదవ్, బాల కొండారెడ్డి, మామిళ్ళ కృష్ణా రెడ్డి, గంగి నాయుడుతో పాటు సీనియర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

దువ్వూరులో 20 కుటుంబాలు..

మండల అన్నపుశాస్త్రిపల్లెలో వైసిపికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ముద్దిరెడ్డి పెద్ద కొండరెడ్డి, సందు వెంకట సుబ్బయ్య గంగయ్య, కోస వెంకట సుబ్బయ్య, పుత్త పెంచల రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, వారి అనుచర వర్గం దాధాపు 20 కుటుంబాలవారు మైదుకూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు బోరెడ్డీ మణారెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి మల్హోత్రా పాల్గొన్నారు.

రాంప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం :'మండిపల్లి'

ప్రజాశక్తి-రాయచోటి

తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మాధవరం గ్రామం ప్రముఖ వ్యాపారవేత, పారిశ్రామికవేత్త సైతం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మద్దెలకుంట, గుట్టకిందపల్లె, రెడ్డివారిపల్లె, చెంచురెడ్డిగారిపల్లె, మల్లెవాండ్లపల్లె, తమటంవారిపల్లె, మూలపల్లె, ఇరివాండ్లపల్లె, గురికాని వాండ్లపల్లెలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గడపక గడపకు వెళ్లి టిడిపి అధినేత తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. తమకు ఒక అవకాశం ఇవ్వాలని రాయచోటి నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని రాయచోటి నియోజకవర్గప్రజా, సంక్షేమాభివృద్ధికి పాటు పడతానని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-మదనపల్లి

ప్రపంచ రాత్రి దినోత్సవ సందర్భంగా శుక్రవారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్, పేస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు విఎస్.రెడ్డి, ఉత్తమేశ్వరరావు, విద్యార్థులు మొక్కలు నాటి ప్రపంచ ధరిత్రి దినోత్సవం ప్రతి ఒక్కరు పాటించాలని, ప్లాస్టిక్ ను నిషేధించాలని, భూమిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను నియంత్రిద్దామని, మన ధరిత్రిని రక్షించుకుందామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా 'మల్లెల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా రాజంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లెల శ్రీవాణిని నియమిస్తూ శుక్రవారం టిడిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర మహిళా ఉపాధ్యాయులుగా శ్రీవాణిని నియమించడంతో టిడిపి శ్రేణులు, అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించుకున్నారు.

శ్రీవాణిని సన్మానిస్తున్న టిడిపి శ్రేణులు

బాబు, పవన్ గాలిమాటలు మానాలి : 'ఆకేపాటి'

సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గాలి మాటలు మానాలని, ఓడిపోతామని అక్కసుతోనే తమపై చెడు ఆరోపణలు చేస్తున్నారని వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి అన్నారు. శుక్రవారం ఆకేపాటి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేటలో నిర్వహించిన ప్రజాగలం సభకు ప్రజలు లేక స్పందన కరువైందన్నారు. డ్యాము తెగిపోతే తాము తిండి, నిద్ర లేకుండా పది రోజులపాటు ప్రజల సేవలోనే ఉన్నామని గుర్తు చేశారు. మొన్నటి వరకు మల్లికార్జున్‌రెడ్డిపై ఆరోపణలు చేసి ఇప్పుడు తాను అభ్యర్థి కావడం చేత తనపై విమర్శలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. విపత్తు సమయంలో ఒక్కరోజు మాత్రమే చంద్రబాబు బాధితులను పరామర్శించి వెళ్లారు తప్ప, తర్వాత టిడిపి నాయకులు కన్నెత్తి కూడా చూడలేదని ఆరోపించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, కిరణ్ కుమార్‌రెడ్డి వచ్చినా కనీసం 5 వేల మంది కూడా ప్రజలు రాకపోవడంతో ఆక్రోషమంతా చూపిస్తున్నారని విమర్శించారు. ఒంటిమిట్టలో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు సుబ్బారావు నిందితుడు కట్టా నారాయణ లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరాడని, నిందితుడిని వారి చెంతకు చేర్చుకొని తమను విమర్శించడం తగదన్నారు. సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య విషయంలో పూర్తిగా కట్టా నారాయణే నిందితుడని, ఆయనను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. బహిరంగ సభలో తనను, ఎంపీ మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డిపై ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలవలేడని, కుప్పంలో చంద్రబాబు నాయుడు ఓడిపోతాడని అక్కసుతో తమపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. చంద్ర బాబు, పవన్‌ల గాలి మాటలు ప్రజలు వినే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మర్రి రవికుమార్, బొల్లినేని రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.

వైసిపికి ఓట్లడిగే అర్హత లేదు : 'మలిశెట్టి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదని జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కోల్పోయారని ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం, హత్యలకు పాల్పడడం వైసిపి నైజంగా మారిందన్నారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులను అమ్ముకోవడమే పనిగా పెట్టుకున్న వైసిపి జనంలోకి వెళ్లి ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. వైసిపి నాయకులు జిల్లా కేంద్రంతో పాటు వైద్య కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించి రాజంపేటకు అన్యాయం చేశారని, గతంలో ఆగుతున్న రైళ్లు సైతం నాయకుల పాలనలో రాజంపేటలో స్టాపింగ్ లేకుండా పోయాయని విమర్శించారు. రాజంపేటలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మదనపల్లె, రాయచోటి ప్రాంతాలకు అన్యాయం జరగకుండా రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని హామీ ఇచ్చారని, టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం తనను గెలిపిస్తే అసెంబ్లీలో రాజంపేట వాసుల గళం వినిపించి జిల్లా కేంద్రం సాధిస్తానని పలుమార్లు చెప్పారని పేర్కొన్నారు. రాజంపేట జిల్లా కేంద్రం కావాలన్నా, అభివృద్ధి బాటలో నడవాలన్నా ఓటు అనే ఆయుధంతో వైసిపి గూండాలను ఎదిరించి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న మలిశెట్టి వెంకటరమణ

అభివృద్ధికి పట్టం కట్టండి : 'గడికోట'

ప్రచారం నిర్వహిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సంబేపల్లె మండలం నాగిరెడ్డిగారిపల్లె, రెడ్డివారిపల్లె, దేవపట్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోతువాండ్లపల్లె, గోరావాండ్లపల్లె, అన్నప్పగారిపల్లె, కంబెల్లవాండ్లపల్లె, ఇరగనేని వాండ్లపల్లె, నాగిరెడ్డిగారిపల్లె, వంకవార హరిజన వాడ,బండకాడ పల్లె, బండకాడపల్లె హరిజనవాడ, మొటుకువాండ్లపల్లె హరిజనవాడ, మొటుకు వాండ్లపల్లెల, రెడ్డివారిపల్లె గ్రామంలోని మల్లూరు వాండ్లపల్లె, సిఎం కొత్తపల్లె, రోడ్ వార కొత్తపల్లె, ఆర్.గొల్లపల్లె, ఎర్రదిన్నెల బిడికి, గౌనిపల్లె, దళితవాడ, రెడ్డివారిపల్లె, నడిమ రాజువారిపల్లె, ఎగువరాజు వారిపల్లెలలోనూ, దేవపట్ల గ్రామంలోని అజింజపల్లె, అవులవాండ్లపల్లె, కట్టుగుత్తపల్లెలలోనూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో పార్టీలు, కులాలు, మతాలకతీతంగా అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందాయన్నారు. ప్రతి ఇంటికీ వేలాది, లక్షలాది రూపాయలు లబ్ధిపొందడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట రమణారెడ్డి, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, మాజీ ఎంపిపి జాండ్ల సరస్వతి, మాజీ వైస్ ఎంపిపి నాగా రంజాన్ వలీ, సర్పంచ్‌లు యువరాజు నాయుడు, అంచల రామచంద్ర, వెంకట రమణ నాయక్, మోహన్, పాల వెంకట రమణ నాయుడు పాల్గొన్నారు.

హామీల అమలులో జగన్ విఫలం

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన జగన్ హామీల అమలులో ఘోరంగా వైఫల్యం చెందారని, మే 13న జరిగే ఎన్నికల్లో జగన్ పార్టీకి ఓటమి తప్పదని, అక్రమార్జన కేసుల్లో తిరిగి జైలుకెల్లడం ఖాయమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి చెప్పారు. శుక్రవారం ద్వారకానగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన నీటి వాటాలను ఇతర రాష్ట్రాలకు దారాదత్తం చేశారని, 75శాతం పూర్తయిన పోలవరాన్ని 25శాతం పూర్తి చెయ్యక, రాయలసీమ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా తిరిగి జరగబోవు ఎన్నికల్లో మరొక ఛాన్స్ అనే మాట వింటుంటే ప్రజల వెన్నులో వణుకు పుట్టి, అసహ్యించుకుంటున్నారని తెలిపారు. 2014-19 మధ్య టిడిపి పాలనలో నిరుద్యోగిత రేటు నాలుగు శాతం ఉంటే, జగన్ రెడ్డి పాలనలో 24 శాతానికి చేరుకుందని పేర్కొన్నారు. దేశంలోనే రాష్ట్రాన్ని నిరుద్యోగంలో అగ్రస్థానానికి చేర్చారని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి, రుణాలు తీసుకునే పరిస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగ జార్చారని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసిన జగన్‌కు మరో ఛాన్స్ ప్రజలను అడిగే నైతిక హక్కు లేదన్నారు. జగన్ ఇచ్చిన హామీలు ఐదేళ్ల పాలనలో 90 శాతం నెరవేర్చలేదన్న ఎన్ డి ఎ చార్జ్ సీట్ ను విలేకరుల సమక్షంలో విడుదల చేశారు. సమావేశంలో టిడిపి జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ జనార్ధన్ పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ డిఎంహెచ్‌ఒ శైలజ

బిసిజి వ్యాక్సినేషన్ వేయించాలి

- అదనపు డిఎంహెచ్‌ఒ శైలజ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ తప్పనిసరిగా వేయించాలని జిల్లా అడిషనల్ డిఎంహెచ్‌ఒ శైలజ అన్నారు. శుక్రవారం మండలంలోని నగరిమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ జనాభా ప్రకారం ప్రతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నెలకు 10 టిబి వ్యాధి అనుమానితులను పరీక్షించి, ఫాలో అప్ చేయాలన్నారు. మే 2న అడల్ట్ బిసిజి టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కీర్తి, డాక్టర్ నయీమ్, టిబి సూపర్‌వైజర్ నాగిరెడ్డి, శ్రీనివాసులు, ల్యాబ్ సూపర్‌వైజర్ భూపతి పాల్గొన్నారు.

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి : మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలో చిత్తూరు జిల్లా సదుం మండలం, పుట్టావాండ్లపల్లెకు చెందిన డాక్టర్ శ్రమంత్ కుమార్‌రెడ్డి, డాక్టర్ అశ్వినిరెడ్డి స్థానిక డీలక్స్ రోడ్డులో నూతన ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు సేవా దృక్పథంతో, తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథరెడ్డి, జడ్‌పిటిసి ఏటి రత్నశేఖర్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, చైతన్యరెడ్డి, చక్రధర్, లోకేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

గర్భిణులకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : గర్భిణులకు అవసరమైన సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.నాగరాజు అన్నారు. శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ కాన్ఫరెన్స్ హాలులో ఆశా నోడల్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిల్కారి మొబైల్ యాప్ ద్వారా గర్భిణులను, బాలింతలను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించాలని పేర్కొన్నారు. అవసరమైన సేవలు అందించి 108 వాహనం ద్వారా ప్రసవం కోసం ఆసుపత్రికి తీసువెళ్లేలా అవగాహన కల్పించాలని చెప్పారు. సమావేశంలో కిల్కారి మొబైల్ అకాడమి రీజనల్ ప్రోగ్రం ఆఫీసర్ కీర్తి, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వర కుమార్, మాస్ మీడియా అధికారి భారతి, పిఒడిటిటి సిబ్బంది, ఆశా నోడల్ అధికారులు హాజరయ్యారు.

కెసి కాలువ దుస్థితి మారేదెన్నడో?

ఆధునికీకరణకు నోచని కాలువ

మురికికూపంగా మారిన వైనం

ఆయకట్టు రైతులకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి-చాపాడు

జిల్లాలోనే అధికంగా వ్యవసాయానికి సాగునీరు అందించే ప్రాజెక్టలలో కెసి కెనాల్ ప్రధానమైనది. జిల్లాలో సుమారుగా 92 వేల ఎకరాలకు కెసి కెనాల్ పరిధిలో సాగునీరు అందే అవకాశం ఉంది. కాలువల నిర్వహణ సరిగా లేకపోవడంతో పూర్తిస్థాయిలో వ్యవసాయానికి నీరు అందడం లేదన్న విమర్శలు వెలువడుతున్నాయి. చివరి ఆయకట్టుకు సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నంద్యాల జిల్లా చాగలమర్రి మండల పరిధిలో రాజోలి ఆనకట్ట వద్ద నుండి జిల్లాలోని దువ్వూరు, మైదుకూరు, చాపాడు, ప్రొద్దుటూరు మండల పరిధిలోని రాజుపాలెంతోపాటు చెన్నూరు, కడప మండలాల్లో కెసి కాలువకు నీరు పంటపొలాలకు అందుతోంది. కెసి కాలువ వెంబడి కంప చెట్లు విపరీతంగా పెరిగి కాలువ బలహీనపడింది. కొన్ని ప్రదేశాలలో సిమెంట్ లైనింగ్‌లు దెబ్బతిని కాలువ కోతకు గురవుతోంది. కెసి కాలువలో పూడికతీత పనులను ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతుండటంతో ఎక్కువ ప్రాంతాల్లో పూడికతీత సమస్య మాత్రం కనిపించడం లేదు. ఏటూరు కాలువలో ఉపాధి పనులు చేపట్టారు. మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలో మాత్రం పూడిక సమస్య కనిపిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం షెటర్లు లేకపోవడంతో నీరు వృథాగా పోతోంది. మైదుకూరు నుండి కొండపేట కాలువలో ఆకులు, అలములు అధికంగా ఉండడంతో నీటి ప్రవాహానికి ఇబ్బందికరంగా ఉంది. పట్టణ పరిధిలో ఉన్న కాలువలలో వ్యర్థ పదార్థాలు వేస్తుండడంతో రైతులకు ఇబ్బందికరంగా ఉంది. చాపాడు ఛానల్ ద్వారా చివరి ఆయకట్టుకు కాలువలలో వ్యర్థపదార్థాలు లైనింగ్ పనులు దెబ్బతినడంతో నీటిప్రవాహం సజావుగా సాగడం లేదు. కెసి కెనాల్ కాలువలను పరిరక్షించే సిబ్బంది కొరత అధికంగా ఉండటంతో అక్రమ నీటి వాడకం, నీటి వృథా జరుగుతోంది. ఆగస్టు మొదటివారంలో కెసి కాలువకు నీరు విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి కెసి కాలువలో అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మైదుకూరు వద్ద కెసి కాలువలో ఉన్న వ్యర్థ పదార్థాలు

ఓబులరెడ్డిపేట వద్ద సిమెంట్ లైనింగ్ దెబ్బతిన్న కెసి కాలువ

చివరి ఆయకట్టుకు అందని నీరు

కెసి ప్రధాన కాలువకు నీరు ప్రతి సంవత్సరం విడుదలవుతున్నప్పటికీ చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదు. ఉప కాలువలు అధ్వానంగా తయారయ్యాయి. చాపాడు ఛానల్ నుంచి ఖాదరపల్లె, చాపాడుకు వచ్చే కాలువ డ్రెయినేజీ నీటితో పూర్తిగా నిండిపోయినది. ఈ కాలువలలో పూడికతీత పనులు చేపట్టి చివరి ఆయకట్టకు నీరు అందేలా చూడాలి.

- మస్తాన్, రైతు, చాపాడు.

కాలువల నిర్వహణపై పర్యవేక్షణ పెంచాలి

కెసి కాలువ నీటి ఆధారంగా వరి పంటను సాగు చేపడతాం. తూముల వద్ద షెట్టర్ల నిర్వహణపై సరైన పరిరక్షణ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కొన్ని సందర్భాల్లో నీరు అధికంగా రావడం, అవసరమైన సందర్భంలో నీరు తక్కువ రావడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. షెటర్‌ల పర్యవేక్షణకు నిరంతరం సిబ్బంది పర్యవేక్షణ ఉండాలి.

- ఆంజనేయులు, రైతు, సిద్ధారెడ్డిపల్లి.

స్ట్రాంగ్ రూమును పరిశీలిస్తున్న బంకర్

ఇవిఎం స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

ప్రజాశక్తి - రాయచోటి

స్థానిక సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న ఇవిఎం స్ట్రాంగ్ రూమ్స్‌లను జనరల్ అబ్జర్వర్ ఓంప్రకాష్ బంకర్, పోలీస్ అబ్జర్వర్ దిల్ నవాజ్ అహ్మద్ పరిసీలించారు. ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు.

'మిట్స్'లో ఘనంగా జాతీయ స్థాయి టెక్నోఫెస్ట్

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అశ్వ 2కె24 జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్‌ను ఘణంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ హీరో నిఖిల్ సిదార్థ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, మనకు ఉన్న ఆయుధం అదేనన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేసి మంచి సమాజం కోసం పాటుపడదామన్నారు. దేశ భవిష్యతు మనలాంటి యువత చేతిలోనే ఉంటుందని తెలిపారు. యువత అనుకుంటే ఏదైనా సాధించ వచ్చుని, తన సినీ కెరీర్‌లో అనుభవించిన ఒడిదుడుకులను విద్యార్థులకు వివరిస్తూ, ప్రతి ఒక్కరికి ఓపికా, సహనం చాలా అవసరం అన్నారు. విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని పైకి రావడమే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని, భవిష్యత్తును తీర్చిదిద్దుకోడానికి అధ్యయనం, అబ్యాసం, శిక్షణ, పరిశోధన ప్రత్యేక నైపుణ్యాలు అవసరమన్నారు. విద్యార్థులు తమ లక్షాలను సాధించడానికి ప్రయత్నాల్లో కొన్ని ఒడిదుడుకులు ఎదురైనా చివరిగా లక్ష్యం సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. డాన్స్‌తో విద్యార్థులను అలరించారు. ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని, ఈ విద్యార్థి దశను మనం ఆస్వాదించాలని, మనకు మల్లా కావాలన్నా రానిది విద్యార్థి దశ అని చెప్పారు. ఆనందంగా విద్యార్థి దశ ను ఎంజాయ్ చేయండి అని విద్యార్థులతో అన్నారు. మిమిక్రీ ఆర్టిస్ట్ ఆర్ జె సూర్య విద్యార్థులను తమ మిమిక్రీతో అలరించారు. కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎంతో మంది దేశ విదేశాల్లో ఉన్నత స్థానాలలో ఉన్నారని, విద్యార్థులకు అపారమైన ఉపాది, ఉద్యోగ అవకాశాలు పారిశ్రామిక రంగాల్లో ఉన్నాయని సకాలంలో వాటిని ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తమ నూతన ఆలోచనలతో ఉద్యోగం చేసే స్థాయి నుండి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారన్నారు. విద్యార్థులు టెక్నాలజీ రంగంలో నైపుణ్యాలను పెంచుకోవాలని, ప్రపంచంలో ఈ స్థాయిలోనైనా, ఎక్కడైనా రాణించవచ్చున్నారు. క్రమ శిక్షణ కలిగిన వారు ఆశించిన లక్ష్యాన్ని చేరుకుంటారన్నారని పేర్కొన్నారు. తమ సమయాన్ని నిఖిల్ సిదార్థ్ తమ కళాశాల విద్యార్థులతో పంచుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాదెళ్ల ద్వారకనాథ్ ప్రెసిడెంట్ ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, కన్వీనర్ డాక్టర్ కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక, డ్యాన్స్, ఇతర కార్యక్రమాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

మాట్లాడుతున్న కరెస్పాండెంట్ నాదెళ్ల విజయభాస్కర్ చౌదరి

'శ్రీజ్ఞానాంబిక' కళాశాలకు స్వయంప్రతిపత్తి

ప్రజాశక్తి-మదనపల్లి

స్థానిక శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల యుజిసి నుండి అటానమస్ (స్వయం ప్రతిపత్తి హోదా) పొందినదని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రాట కొండ గురు ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా కల్పించడం వలన స్వేచ్ఛగా, పాఠ్యాంశాలు అందివ్వడంతో పాటు ఆర్థిక స్థితిగతులను, సిబ్బందిని పెంపొందించుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో చిత్తూరులోని పివికెఎన్ కళాశాల, తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, పద్మావతి కాలేజీలకు మాత్రమే స్వయం ప్రతిపత్తి హోదా కలదని ప్రయివేట్ కళాశాలలో తమ కళాశాలకే మొట్టమొదటిగా స్వయం ప్రతిపత్తి హోదా దక్కిందన్నారు. రాబోవు రోజులలో ప్రపంచీకరణ కనుగుణంగా విద్యార్థులకు అకడమిక్ నిర్వహణ నిర్వహిస్తామన్నారు. తమ కళాశాల ప్రారంభించి 24 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తమ కళాశాలలో తాము అందిస్తున్న విద్య, సౌకర్యాలతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పన, పాఠ్యపుస్తకాల ఏర్పాటు వంటి వలన ఇప్పటికే న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించడం జరిగిందన్నారు. స్వయం ప్రతిపత్తి హోదాతో తమకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఇందుకు కృషిచేసిన సిబ్బందికి అధ్యాపక బృందానికి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు యూజీసీనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కరెస్పాండెంట్ డాక్టర్ రాటకొండగురుప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవిలను అభినందించారు.

గురుప్రసాద్‌ను అభినందిస్తున్న మల్లికార్జునరావు

వైభవంగా శ్రీకోదండరాముడి పుష్పయాగం

పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 4.00 గంటలకు సుప్రభాతంతో స్వామివారి మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం వైభవంగా ప్రారంభమైంది. తులసీదళాలు, మల్లెలు, రోజా, చామంతి, గన్నేరు, సంపంగి, మొగలి దళం తదితర పుష్పాలు, పత్రాలతో స్వామి, అమ్మవారికి పుష్పనీరాజనం సమర్పించారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి రెండు టన్నుల పుష్పాలు విరాళంగా అందాయి. ప్రకృతి వైపరీత్యాల నుంచి భక్తులను కాపాడాలని స్వామివారిని ప్రార్థిస్తూ, భూమాతను ప్రసన్నం చేసుకునేందుకు శ్రీవైష్ణవాలయాలలో పుష్పయాగం నిర్వహిస్తారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.